

క్రైస్తవ మాసపత్రిక
కృపావాక్యము
www.preachers training school.in
జనవరి
2025

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

---

ఈ సంచికలో . . .


1. రక్షణను గూర్చి ఆశక్తి - కె.జి. కుమార్
2. నిన్నుబట్టి దేవుడు ఆనందించుచున్నాడా? - డి. శ్రీధరరావు
3. నీవు యేసును వెంబడింపగోరుచున్నావా? - పి. చంద్రశేఖర్
4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 135 - కె. సంధ్యారాణి
5. నీతిమంతులుగా నవీన సృష్టి - కె.జి. కుమార్


---


## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

---

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

క్రీస్తువాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 జనవరి 2025 సంచిక 1

# రక్షణను గూర్చి ఆశక్తి

"ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణనుగూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసివచ్చెను" (యూదా 3).

నేటి క్రైస్తవ ప్రపంచములో అనేకులు తమ రక్షణ గూర్చి ఆలోచన లేకయే క్రైస్తవులమని, చర్చికి వెళ్తామని, భక్తి చేస్తామని తద్వారా పరలోకమునకు వెళ్ళు తామని నమ్ముచున్నారు పైగా ప్రభువు రాకడలో నేను గాక ఎవరికి ఎత్తుపాటు లేక ప్రభువును ఎదుర్కొను ధైర్యము గలదు? మేము నీతిపరులమని  చాలామంది చాలా కలలు కందురు, తమకొరకు గాలిమేడలు కట్టుకొందురు, తమ విశ్వాసమే నిజమైనదని గర్వింతురు.  ఇది అంతయు చూడగా వారు అజ్ఞానులని అనక తప్పదు.

ప్రతీ క్రైస్తవుడు ఒక్కసారి వెనుకకు తిరిగి, వారి రక్షణ ఎలా పొందినారు? అసలు రక్షణ అనగా నేమి? అయితే నేను రక్షణ పదములో పరిశుద్ధాత్మచేత ఎలా నడిపించబడుచున్నానో అను ఆలోచన చేయనే చేయరు గాని వారి దైనందిన జీవితములో దురాశలతో అసూయతో కాలము గడుపుదురు.  ఒకడు ఆత్మకు విధేయుడైనప్పుడు వాని జీవితములోగల మార్పును తానే చూడగలడు. ఆత్మతోనడిపింపబడు వాడే జీవమును పొందగలడు.

అపొ॥పౌలు- ఫిలి. 2:12లో "భయముతోను వణకువతోను మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి." 'కొనసాగించుకొనుడి' అను ఈ మాట రక్షింపబడిపోయినట్లు చెప్పబడలేదుగాని, ఒకడు బాప్తిస్మము పొందిన నాటనుండి పెట్టెలో పెట్టువరకు ఈ రక్షణ విషయములో జాగ్రత్త గలిగి, దినదినము చచ్చేవరకు కాపాడుకొనుటకు ప్రయత్నము చేయుట అంతే కాదు ఆ రక్షణ వాని స్వంతం అగువరకు దానికి ఆటంకము కలిగించే ఎట్టిదైనాసరే దానిని పెంటతో సమానముగా ఎంచవలెను. అపొ॥పౌలు ఫిలి. 3:7-11లో సమస్తమును క్రీస్తుకొరకు నష్టముగా, క్రీస్తులో పెంటగా ఎంచుకొనుచున్నాడు. క్రీస్తు అనుగ్రహించు రక్షణను ఈ లోకములో మరిదేనితోనైనను పోల్చలేము సరిపడదని పౌలు గ్రహించి ఇలా చెప్పియున్నాడు. 2 తిమో. 4:7-8. పౌలుతోపాటు మనము నీతి కిరీటము పొందవలెనన్నా ఆయనవలే మనము రక్షణను పొందుటకు మంచి పోరాటము పోరాడవలెను.

కాబట్టి ప్రతీవారు వాక్యముద్వారా రక్షణను గూర్చిన అనుభవమునుకలిగినప్పుడు, తన విధానములను మార్చుకొనుటవలన అపొ॥పౌలును వెంబడించినవారు కాగలము.

రక్షణ అనగా ఇంగ్లీషులో Salvation ఈ Salvation అను పదము గ్రీకుపదమైన Soteria నుండి కలిగినదిగాని Soteria అను పదమునకు పరిపూర్ణమైన భావమును చూచించుట లేదు Soteria అను ఈ గ్రీకుపదము ఈలాగు చూచించుచున్నాది.

1) Deliverance అనగా విడుదల (పాపము దాని శక్తినుండి)
2) Sanctification విడుదల చేయబడినవారు శుద్ధి చేయబడుట ఎందుకనగా వారు లోకము దాని ఆశలవలన అపవిత్రులుగా చేయబడినారుగాన
3) Salvation వారిని రక్షణలో అనగా తనకొరకు భద్రపర్చుకొనుట

ఇచ్చట Soteria అను గ్రీకు మాటలో రక్షణ సంపూర్ణముగా నున్నది అనగా ఒకడు తన స్వకీయ పాపములను, దురాశలను తన జీవితములో చేసిన అక్రమము, విగ్రహారాధన మొదలగు వాటినుండి, లోకము లోకాశలనుండి విడిపించబడి ప్రభులో యధార్థముగా నీతిగా జీవించుట (దీనిని మారుమనస్సు అందుము) వలన అతడు తన పూర్వపు స్థితినుండి, సంపూర్ణముగా విడుదల పొందుట (ఎఫె. 4:22). కాబట్టి అప్పుడు ఆ వ్యక్తి తన పాపభారమునుండి విడుదల పొందుటకు Sanctification అవసరము ఎందుకనగా వాడు దేవుని ఆయన పరిశుద్ధతను ఆరాధించుటకు.

సీనాయి కొండవద్ద మహాదేవుని ఆరాధించుటకు వారు మోషేను బట్టి ఎర్రసముద్రములో బాప్తిస్మము పొందిరి కదా!

ఇలాంటి స్థితిని గ్రహించుటకు వాక్యముద్వారా పరిశుద్ధాత్మ సహాయము చేయును. ఎఫె. 1:13, యాకో. 1:18, 1 పేతు. 1:23, గల. 2:5,14, అపో.కా. 15:9, 13:26, 11:18. ఇట్లు వాక్యములను గ్రహించి సులువుగా చిక్కులుపెట్టు ప్రతీ పాపమునుండి విడిపించబడి రూఢిపర్చుకొన్న పిదప ఆ వ్యక్తి Sanctification అనగా పరిశుద్ధ పర్చబడుటకు బాప్తిస్మము పొందవలెను. అప్పుడు ఆ వ్యక్తి పాపములనుండి విడుదల పొందినట్లు తన మనస్సు ద్వారా గ్రహించి బాప్తిస్మము పొందవలెను. అది ఎట్లనగా యోహా. 3:5, 1 కొరి. 12:13, తీతు 3:5, 1 కొరి. 6:11.

ఆ తరువాత రక్షణ పదములో నడుచును (Sanctification) అనగా అతడు క్రీస్తును ధరించికొనినవాడుగా లోకము గుర్తించవలెను, నూతన స్వభావమును కనుపర్చవలెను. తన మనస్సాక్షి కల్మషము లేకుండా పరిశుద్ధాత్మద్వారా నడిపించబడుట ఆత్మ ఆ వ్యక్తిని నడిపించును లేక ఆత్మ దేవునికొరకు ఆ వ్యక్తిని భద్రము చేయును (1 పేతు. 5:10, 2 కొరి. 5:5). ఆ ఆత్మ క్రీస్తునందు, క్రీస్తుకొరకు భద్రము చేయును (యూదా 1:1, యోహా. 17:12). ఈ భద్రపర్చుట అనునది ఆ వ్యక్తియొక్క భక్తి, విశ్వాసముపై ఆధారపడును. సత్యమునుండి తొలగిపోవుటకు అనేక మార్గములు కలవుగాని సత్యమందు నిలుచుటకు క్రీస్తు ఒక్కడే మార్గము.

క్రీస్తునందు సద్భక్తితో బ్రతుకనుద్దేశించినవారు భద్రపర్చబడుదురు. ఎవరు ఈ లోకాశలకు లోనై జీవింతురో వారికి రక్షణ లేదుకదా, వారు ఆత్మచేత భద్రము చేయబడక అదే ఆత్మవలన అంధకారము కలిగించబడి ఆహాబు, బిలామువలె సమస్త దుష్టత్వమునకు లోనగుదురు, అట్టివారిని రక్షించుట దుర్లభము (హెబ్రీ. 6:3-6).

కొందరు బోధించుచున్నట్లుగా 30 శాతం మనము నమ్మకముగా వుంటే మిగిలిన 70 శాతం దేవుడు అనుగ్రహమువలన పొందగలముగాన ఎవ్వరు నశించరు ఇలాగు బోధించు వ్యర్థులు ఈ రోజులలో ఎక్కువైన శిక్షకు పాత్రులగుదురు. ఇలాంటి బోధలను నమ్మవద్దు, ప్రతీ సహోదరుడును దుష్టుడును, దుర్మాగతవలన కీర్తిని, ధనము సంపాదించవలెనని ఆశించు వ్యభిచార తరముగాన జాగ్రత్తగా నుండి మనము సమస్త పాపములనుండి దేవుని వాక్యమువలనను దానియందలి విశ్వాసముద్వారా

మారుమనస్సు పొంది నీళ్ళలో, ఆత్మతో, క్రీస్తు శరీరములోనికి బాప్తిస్మము పొంది పరిశుద్ధముగా జీవించుచు దేవుని ఆరాధించుట ముఖ్యము (హెబ్రీ. 10:22, యోహా. 4:23,24). నీ దేవుడు పరిశుద్ధుడుగాన మీరును పరిశుద్ధులుగా నుండుడి ఆయనను సేవించుడి ఆమెన్.

***

## నిన్నుబట్టి దేవుడు ఆనందించుచున్నాడా?

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవచనము:** మత్త. 3:16-17

ప్రభువునందు ప్రియులైన సహోదర సహోదరీలకు ప్రభువైన యేసుక్రీస్తు పేరట వందనములు తెలిజేయుచున్నాము మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు. దేవుడు గతకాలము అంతయు కాపాడి మరియొక సంవత్సరము మనకు అనుగ్రహించినందుకు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఈ సృష్టిలో దేవుడు ఆనందించు సందర్భములు బైబిలునందు బహుఅరుదుగా కన్పించును అలాగున దేవుడు దుఃఖపడిన సందర్భములు కూడ కలవు. అయితే దేవుడు ఆనందించిన సందర్భములను బైబిలునందు మనము పరిశీలించుదుము.

1) **యేసుక్రీస్తునుబట్టి దేవుడు ఆనందించెను:** (మత్త. 3:17) యొర్దాను నదిలో బాప్తిస్మము పొందుచున్నప్పుడు యేసుక్రీస్తును గూర్చి తండ్రియైన దేవుడు ఈయన నా ప్రియకుమారుడు ఈయనయందు ఆనందించుచున్నాను అని చెప్పెను. బాప్తిస్మము అనే ప్రక్రియ ద్వారా దేవుడు ఎప్పుడూ ఆనందించును కావున బాప్తిస్మము అనేది ఎంత అవసరమో గ్రహించాలి. బాప్తిస్మము పొందిన తరువాత దేవుడు ఆనందించును.

2) **పాపియైన మనుష్యుడు మారుమనస్సు పొందితే దేవుడు ఆనందించును:** (లూకా 15:7,10,32) మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిదిమంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటే మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయములో పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును. దేవుని దూతల యెదుట సంతోషము కలుగును కావున మనము దేవునికి సంతోషము కలుగుజేయుచున్నామా? దుఃఖము కలుగుజేయుచున్నామా? (సామె. 23:16).

3) <u>వాక్యము విని గైకొనువారినిబట్టి దేవుడు ఆనందించును</u>: (1 సమూ. 15:22, ద్వితీ. 4:2, యోహాను 15:8,10; 1 సమూ. 12:14). దేవుడు సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించును. మనుష్యులు వేలకొలదిగా బలులు అర్పించుటకంటే దేవునికి ఇష్టము అయినది ఏమనగా వాక్యమును విని గైకొనుట అది దేవునికి ఎంతో ప్రియమైనది.

4) <u>యదార్థముగా ఆరాధించువారినిబట్టి దేవుడు ఆనందించును</u>: (యోహా. 4:24) దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలి అలాంటివారినిబట్టి దేవుడు సంతోషించును. యదార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందకరము (సామె. 15:8,9). మనుష్యులు కల్పించు పద్ధతులుకంటే దేవుని వాక్యము ఆజ్ఞాపించినది చేసిన యెడల దేవునికి సంతోషము కలుగును. సత్యఆరాధనే దేవుడు కోరుచున్నాడు. వ్యర్థ ఆరాధనలు దేవుడు కోరుట లేదు. ఘనత మహిమ ప్రభావములు దేవునికి చెల్లించినప్పుడు దేవుడు సంతోషించును. ఇది పూర్ణహృదయముతోను పూర్ణ ఆత్మతోను పూర్ణ వివేకముతోను చేయవలెను. అప్పుడు దేవుడు సంతోషించును.

5) <u>మంచి కార్యములు చేసేవారినిబట్టి దేవుడు ఆనందించును</u>: (మత్త. 26:10, మార్కు 14:6, 3 యోహా. 1:11) క్రైస్తవునిగా నీవు మంచికార్యములు చేయుట ద్వారా దేవుడు సంతోషించును. ప్రార్థన చేయుట, బైబిలు చదువుట, సువార్త ప్రకటించుట, సత్క్రియలు చేయుట, ఉపకారధర్మము చేసినవారినిబట్టి దేవుడు సంతోషించును. మనము మనుష్యులను సంతోషపెట్టువారముగా ఉండరాదు (గల. 1:10). దేవునిని సంతోషపెట్టువారిగా ఉన్నట్లు అయితే దేవుడు అట్టివారినిబట్టి ఆనందించును.

6) <u>సమస్త మనుష్యులు క్రైస్తవులు అయితే అందునుబట్టి దేవుడు నిజముగా సంతోషించును</u>: (ఫిలి. 2:11) అందుకొరకే మనకు సువార్త ఇయ్యబడింది ప్రతివారు సువార్త ప్రకటించుట ద్వారా మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందువారి నిమిత్తము దేవుడు నిజముగా సంతోషించును.

7) <u>నిన్నుబట్టి దేవుడు సంతోషించుచున్నాడా? దుఃఖించుచున్నాడా</u>: నోవహు కాలములో (ఆది 6:6) భూమిమీద నరులను చేసినందుకు దేవుడు సంతాపము

నొందెను అనగా దుఃఖపడెను మనము దేవునికి సంతోషము కలుగజేయువారముగా ఉండాలి. దేవుడు గతకాలము అంతయు కాపాడి 2025ను మనకు అనుగ్రహించును కనుక మనము దేవునిని సంతోషపెట్టువారుగా వుండినట్లు అయితే మనలనుబట్టి దేవుడు సంతోషించును అలాగున ప్రతివారు ఉండాలని దేవుడు కోరుచున్నాడు. లేనియెడల ఆయన దుఃఖించును. పైన చెప్పిన వాటిని మనము గ్రహించి ఆ ప్రకారము నడుచుకొందుము. అలాగు చేయునట్లు దేవుడు మనకు సహాయము చేయును గాక.

అందరికి వందనములు

## నీవు యేసును వెంబడింపగోరుచున్నావా?

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి శుభాబివందనములు.

గడచిన సంవత్సరము (2024) అంతయు మిమ్ములను, మీ కుటుంబములను కాపాడి క్షేమముగా ఉంచిన ఆ దేవదేవునికి మరియు ప్రస్తుత సంవత్సరములో (2025) తన దయాకిరీటమును మనకు ధరింపజేసినందులకై నా హృదయపూర్వక కృతజ్ఞతాస్తుతులు నేను తెలియజేయుచున్నాను.

ప్రియమైన మిత్రులారా నీవు యేసుక్రీస్తును వెంబడించవలెనని ఆశపడుచున్నావా? నీవు క్రీస్తును వెంబడించగోరినయెడల కొన్ని షరతులను పాటించవలసియున్నది అని ప్రభువు చెప్పెను "అప్పుడు యేసు తన శిష్యులను చూచి ఎవడైనను నా వెంబడి రాగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువనెత్తికొని నన్ను వెంబడింప వలెను (మత్త. 16:24). ఈ వచనము ప్రకారము యేసును వెంబడింపగోరువారు 1) తన్ను తాను ఉపేక్షించుకొనవలెను 2) తన సిలువనెత్తికొనవలెను 3) ప్రభువును వెంబడించవలెను.

1. <u>**తన్ను తాను ఉపేక్షించుకొనుట**</u>:- ఉపేక్షించుకొనుట అనగా తన్ను తాను తృణీకరించుకొనుట, లేక విసర్జించుకొనుట అని అర్థము. కోరికలను మరచుట, లోకములో నుండి వేరగుట, సమస్త సౌకర్యములను విసర్జించుట అను భావము

కలదు. "యేసు ఒకనితో-నా వెంట రమ్మని చెప్పను. అతడు నేను వెళ్ళి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవి చేసెను. అందుకాయన మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను. మరియొకడు ప్రభువా నీవెంట వచ్చెదను గాని నా యింటనున్నవారియొద్ద సెలవు తీసికొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా యేసు నాగటిమీద చెయ్యిపెట్టి వెనుకతట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వానితో చెప్పెను (లూకా 9:59-62). ఆయా సందర్భములలో యేసు కొందరిని పిలువగా వారు ఆయన పిలుపును నిరాకరించి, ఆయనను వెంబడించక వెళ్ళిపోయిరి అని పై వచనములలో మనము గమనించితిమి.

అపొస్తలుడైన పౌలు తన్ను తాను ఉపేక్షించుకొని ప్రభువును వెంబడించెను. "అయినను ఏవేవి నాకు లాభకరములై యుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని; నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను" (ఫిలి. 3:7-8). సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను (ఫిలి. 3:11).

అపొస్తలుడైన పేతురు-ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమి గనుక మాకేమి దొరకునని ఆయనను అడుగగా యేసు వారితో ఇట్లనెను (ప్రపంచ) పునర్జననమందు మనుష్య కుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడై యుండునపుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పు తీర్చుదురు (మత్త. 19:27-29). నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను విడిచిపెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును; ఇదిగాక నిత్యజీవమును స్వతంత్రించుకొనును.

ధనవంతుడైన ఒక యౌవ్వనస్థుడు యేసును వెంబడించకోరెను గాని తనకు కలిగినవన్నియు అమ్మి బీదలకు ఇచ్చి నన్ను వెంబడించుమని ప్రభువు చెప్పినప్పుడు, పరలోకమందు నీకు ధనము కల్గునని యేసు చెప్పినను అతడు

మిగుల ఆస్తి గలవాడు గనుక ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని, దుఃఖపడుచు వెళ్లిపోయెను (లూకా 14:26, మత్త. 19:29).

2. <u>తన సిలువ నెత్తుకొని యేసుని వెంబడించుట</u>:- సిలువ-అనుమాట-శ్రమలకు, కష్టాలకు, అవమానము నిందలకు సాదృశ్యముగా ఉన్నది. కొందరు సిలువనెత్తుకొనుట అనగా చేతికి సిలువగుర్తుగల బంగారు ఉంగరములు, గొలుసులు ధరించుట సిలువనెత్తుకొనుటకాదు. మరికొంతమంది మతశాఖల బోధకులు లేక నామకార్థ క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే రోజున చెక్క సిలువలు నెత్తికొని వీధుల వెంబడి తిరుగుట సిలువ నెత్తుకొనుట కాదు. సిలువనెత్తుకొనుట అనగా ప్రజలచేత ద్వేషించబడుట, దూషించబడుట, అవమానపర్చబడుట. క్రీస్తు తన సేవ ప్రారంభించిననాటనుండి సిలువ మరణమువరకు ప్రజలచే తృణీకరింప బడెను, అవమానించబడెను, నిందించబడెను. "క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి ఉంచిపోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమ పెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొనెను (1 పేతు. 2:21-24). క్రైస్తవ జీవితము పూలపాన్పువంటిది కాదు. మనము క్రీస్తును వెంబడించుచుండగా మన దారిలో ముండ్లు వేసేవారు ఉందురు. వాటిని జాగ్రత్తగా దాటుకొంటూ మంచి క్రైస్తవ జీవితమును కొనసాగింపవలెను. "శిష్యుల మనస్సులను దృఢపరచి-విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి" (అపో.కా. 14:22). మనము ప్రతిదినము సిలువను ఎత్తికొని ప్రభువును వెంబడించవలెను (లూకా 9:22). "నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు, సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును, ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి" (మత్త. 5:11-12). "నేనైతే ప్రభువైన యేసు నామము నిమిత్తము యెరూషలేములో బంధించుటకు మాత్రమే గాదు చనిపోవుటకు సిద్ధముగా యున్నానని అపొస్తలుడైన పౌలు తన సిలువను నెత్తికొనెను (అపో.కా. 21:13).

3. **<u>యేసును వెంబడించుట</u>:-** వెంబడించుట అనగా అనుసరించుట నేటి కాలములో కొందరు సువార్తికులు/క్రైస్తవులు యేసును నమ్ముకొనుట గొప్ప లాభసాటి వ్యాపారముగా భావించుచున్నారు. ఆత్మల సంపాదన ప్రారంభ సువార్తికుల లేక క్రైస్తవుల ఆశయము ఈ నవయుగమునందు క్రైస్తవులు, సువార్తికులు, నాయకుల ఆశయము ఆస్తులు సంపాదించుటయే వీరియొక్క జీవితాశయము. యేసుక్రీస్తును దురుద్దేశ్యముతో వెంబడించుచున్నారు. ముందుగా దీనిని ఎరిగిన పరిశుద్ధాత్ముడు ఇట్లు చెప్పెను. వారు అధికలోభులై కల్పనా వాక్యములు చెప్పుచూ మీవలన లాభము సంపాదించుకొందురు (2 పేతు.2:1-3). యేసుప్రభువుయొక్క 12మంది శిష్యులు సమస్తమును విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి (మత్త. 4:18-20).

4. **<u>ఆయనను వెంబడించువారు గొప్ప ఘనతను మరియు నిత్యజీవమును పొందుదురు</u>:-** యేసుక్రీస్తు ఈలాగు చెప్పెను "ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను వెంబడింపవలెను. అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును (యోహా. 12:26). ప్రియమైన పాఠకులారా మీరు ఇంకనూ ప్రభువును ఎరుగని స్థితిలో ఉంటే ఆలస్యం చేయకుండా ఆయనను వెంబడించి ఆయన వాక్యమును విని, విశ్వసించి, మారుమనస్సు నొంది, మనలను మనము ఉపేక్షించుకొని ఆయన సిలువనెత్తుకొని ప్రభువును వెంబడించెదము. మీకందరికి దేవుడు శుభములు కలుగజేయును. మీకు నా వందనములు.

***

**ఉచిత బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు**
**మరియు పరిశుద్ధాత్ముని కోర్సు**
తెలుగు మరియు ఇంగ్లీషులో చేయదలచినవారు
పోస్ట్‌కార్డ్‌ద్వారాగాని, S.M.S.ద్వారాగాని
మీ చిరునామా పంపించిన యెడల కోర్సు పంపించబడును.
<u>మా చిరునామా</u> పి.టి. స్కూలు, తూరంగి, కాకినాడ-533016, తూ.గో.జిల్లా
సెల్ : 9849031095

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

లేయా యాకోబునకు కనిన కుమార్తెయైన దీనా ఆ దేశపు కుమార్తెలను చూడ వెళ్లెను. ఆ దేశము నేలిన హివ్వీయుడైన హమోరు కుమారుడగు షెకెము ఆమెను చూచి ఆమెను పట్టుకొని ఆమెతో శయనించి ఆమెను అవమానపరచెను (ఆది 34:1,2).

ఇచ్చట మనం యౌవనస్థురాలైన దీనాని గమనించినప్పుడు ఈవిడ చేసిన పొరపాటు ఏమనగా ఒంటరిగా ఆమె ఆ దేశపు కుమార్తెలను చూచుటకు వెళ్లుట. తన తండ్రియైన యాకోబునో లేక తన అన్ననో వెంటబెట్టుకొని వెళ్లంటే అంత నష్టం జరిగేది కాదు.

ఆ రోజుల్లోయైనా, ఈ రోజుల్లోయైనా స్త్రీ తన ప్రాణముకంటే కూడా తన మానమునకే విలువ ఇస్తుంది, ఇవ్వాలి కూడా. అయితే ఈ దీనా అజ్ఞానముగా, ఒంటరిగా వెళ్లుటవలన చెరపబడింది. అంత మాత్రమే కాదు గాని తన అన్నలు హంతకులుగా మారుటకు కారణమయ్యింది.

హమోరును అతని కుమారుడగు షెకెమును చెప్పిన మాట అతని ఊరిగవినిద్వారా వెళ్లువారందరు వినిరి. అప్పుడతని ఊరి గవినిద్వారా వెళ్లువారిలో ప్రతి పురుషుడు సున్నతి పొందెను. మూడవ దినమున వారు బాధపడుచుండగా యాకోబు కుమారులలో నిద్దరు, అనగా దీనా సహోదరులైన షిమ్యోనును లేవియు, తమ కత్తులు చేతపట్టుకొని యెవరికి తెలియకుండ ఆ ఊరిమీద పడి ప్రతి పురుషుని చంపిరి (ఆది 34:24,25).

ఇచట మనం ఒక విషయమును ఆలోచన చేస్తే అన్యజనులకు దేవుని బిడ్డలను ఇచ్చి వివాహము చేయరాదు అది అప్పుడైనా, ఎప్పుడైనా అందుకు దీనా సోదరులు హమోరును, షెకెమును వారి దేశములోని పురుషులందరిని సున్నతి చేయించుకొంటేనే గాని మా చెల్లిని మేమియ్యమని చెప్పిరి. ఇది చాలా మంచి విషయమే ఎందుకనగా జరిగిన నష్టాన్ని ఎవరూ భర్తీ చేయరు కానీ ఈ విధముగానైనా వివాహము జరిగించినట్లయితే తనకు న్యాయం జరిగినట్లు అవుతుంది. కానీ తన అన్నలు మనసులో కుట్ర పెట్టుకొని వారందరిని చంపుట జరిగింది.

యాకోబుగారు వయస్సులో పెద్దవాడు గనుక వీళ్లలాంటి తొందరపాటు నిర్ణయం అతడు తీసుకోలేదు. కనుక ప్రియులారా ఆడపిల్లలు ఎప్పుడూ కూడా ఒంటరిగా ప్రయాణాలు చేయుట లేక ఒంటరిగా స్నేహితులను కలువుటకు వెళ్లుట మంచిది కాదు ఎందుకనగా ఇలాంటి నష్టం జరిగినప్పుడు దానిని ఎవరూ తీర్చలేరు.

ప్రతి రోజు మనం న్యూస్‌పేపర్లలోను, టి.వి.లోను చూస్తూ వుంటాం దేశంలో ఎన్ని రేప్‌లు, హత్యలు జరుగుతున్నాయో మరి ముఖ్యముగా ఈ నవీనతరంలో ఇలాంటివి కోకొల్లలుగా పెరిగిపోయాయి. చాలా విచారకరమైన విషయమేమనగా దుష్టులు నెలల పిల్లల దగ్గర నుండి **60, 70** సంవత్సరాల ముసలివారిని కూడా పాడుచేయుట.

అంటే ఎటువంటి సమాజములో మనము ఉన్నామో, ఈ లోకం ఎంతగా చెడిపోయిందో ఆలోచన చేయాలి. కనుక చిన్నవారికేమి, పెద్దవారికేమి ఆడవారికి సెక్యూరిటీ అనేటువంటిది లేకుండా పోయింది ఈ దినాల్లో.

మరి ప్రాముఖ్యముగా యౌవ్వనరాళ్లు తమ శీలమును జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఈ లోక మలినం అంటకుండగా చూసుకోవాలి. నిత్యము దేవుని వాక్యము ధ్యానించి, ప్రార్థించుట ద్వారా తగుకాలమందు దేవుడు ఒక మంచి భర్తను నీకు ఇస్తాడని నీవు నమ్మాలి. అంతేకానీ వివాహానికి ముందు విచ్చలవిడిగా తిరిగిన జీవితాలు వివాహం తరువాత చాలా దారుణంగా వుంటాయని మరువకూడదు.

సాధారణముగా యౌవ్వనస్థులు అమ్మాయిలు మరియు అబ్బాయిలు కూడా ఎవరి మాటను లెక్కచేయరు. ఆఖరికి దేవుని మాటను కూడా లెక్కచేయరు కారణం వారి నెత్తిమీద సాతానుడు బలంగా పనిచేస్తూ వుంటాడు, అందుకే దేవుని వాక్యము అన్నా లెక్కవుండదు. తల్లిదండ్రులు చెప్పే మాటలన్నా వారి చెవికెక్కదు. అన్నీ మాకు తెలుసులే మేమేమి చిన్నపిల్లలము కాదు అని తిరిగి వారి తల్లిదండ్రులకు సమాధానము చెబుతారు. కనుక ప్రియులారా క్రైస్తవ బిడ్డలు అలాగున వుండకూడదు.

ఒక వేళ నీవు తల్లివైతే నీ బిడ్డలను ఎలాగున దేవుని కొరకు పెంచాలో నేర్చుకో దేవుని వాక్యమే సెలవిస్తుంది.

కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన ఇచ్చు బహుమానమే (కీర్తన 127:3).

కనుక దేవుడు నీకిచ్చిన బహుమానమును నీవు దేవుని కొరకు పెంచగలిగినప్పుడే నీకు దీవెన అని గుర్తెరిగి ముందుకు సాగుదాం.

# నీతిమంతులుగా నవీనసృష్టి

**మూలవాక్యము:**

నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమునుధరించుకొనవలెను. ఎఫె 4:24

**ముఖ్యఉద్దేశ్యము:**

Righteousness అనగా ధర్మము (జీవన విధానము) ఒక వ్యక్తియొక్క యధార్థమైన జీవనశైలిని, నీతియు లేక వ్యక్తియొక్క ధర్మవిధి అందురు.

**ఉపోద్ఘాతము:**

1) నీతిమంతుని ప్రార్థన స్వస్థతనిచ్చును. యాకో. 5:16
2) నీతిమంతులు దుర్నీతిని గూర్చి హృదయములో నొచ్చుకొందురు. 2 పేతు. 2:8
3) నీతిమంతులు నమ్మిక గలవారై జీవింతురు. సామె. 3:1-6
4) నీతిమంతుల సంతానము భిక్షమెత్తదు. కీ. 37:25
5) నీతిమంతుల మార్గము తేజరిల్లును. సామె. 4:18
6) నీతిమంతుడు అనింద్యుడు. ఫిలి. 3:6
7) నీతిమంతుడు క్రీస్తు నీతిని సంపాదించును. ఫిలి. 3:9
8) నీతిమంతుడు నీతివాక్యము విషయములో అనుభవము గలవాడు. హెబ్రీ 5:13
9) నీతిమంతులు విశ్వాసము ద్వారా కార్యములు చేయుదురు. హెబ్రీ 11:33
10) నీతిద్వారా కృప ఏలబడును. రో 5:21

**చర్చనీయాంశము:**

I. నీతిని అనుసరించువాడు జీవమును, నీతిని, ఘనతను పొందును. సామె. 21:21

1) నీతిమంతులు దేవుని ప్రేమను పొందువారు. సామె. 15:9

2) నీతిమంతుల బ్రతుకు దినములన్నియు కృపాక్షేమము కలుగును. కీ. 23:1-6

II. నీతిమంతుడు దేవుని ఉపదేశములను లక్ష్యపెట్టుటచే వానికి అనేక దీవెనలు కలుగును. సామె. 3:1-5

III. నీతిమంతులు కలుగు దీవెనలు రక్షణకరము. కీ. 91:14-16

1) నీతిమంతుడు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలే తేజరిల్లుదురు. మత్త. 13:43

2) నీతిని జరిగించు ప్రతీవాడు ఆయన మూలముగా పుట్టియున్నాడని ఎరుగుదుము. 1 యోహా. 2:29.

3) పాపములో చనిపోవుటద్వారా నీతి మంతులుగా జీవింతుము.

IV. నీతి విశ్వాముద్వారా మాత్రమే పొందగలము రోమా 10:10, ఎఫె. 4:24

1) క్రీస్తునందు విశ్వాసము ద్వారా నీతిమంతులముగా తీర్చబడుదుము

2) విశ్వాసము ద్వారా దేవునితో మంచి సహవాసము గలదు. రోమా 4:

3) క్రీస్తు యేసు రక్తము వలన నీతిమంతులముగా చేయబడుదుము.

4) ఒకడు నీతిమంతుడు కావలెనన్నా నీతిమంతుడైన క్రీస్తును ఒప్పుకొనవలెను 1 కొరి. 1:26.

**ముగింపు:**

1) నీతిమంతులు తమాల వృక్షమువలే నుందురు అనగా పచ్చగా

2) నీతిమంతులు తమ ధనమను ఔదార్యమును కలిగియుందురు.

3) నీతిమంతులు నిత్యము వర్ధిల్లుదురు.

4) నీతిమంతులు దేవుని రాజ్యమును నీతిని వెదకుదురు.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

# అడ్మిషన్స్ : జనవరి 20

→ 1 సంII **(D.Th.)** లేదా 2 సంII **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సంII **(D.Th.)** లేదా 3 సంII **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్** **అడ్మిషన్స్ : జనవరి 27**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

## అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును

స్తుత్యా పరిమితము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

ఫోన్: 0884-2342125, సెల్: 9849031095

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.com

# బైబిల్ విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి బి.టిహెచ్. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**<u>గమనిక</u>** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

| |
|---|
| **ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ** |
| RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977 |

**Phone Pay or Google Pay (9441754711) మరియు అడ్రస్ పంపించగలరు**